పతాకను ఆరాధించండి. మాతో కలిసి అర్పించండి. ఆకాశమున కెగరవేయండి. అసలైన, సిసలైన స్వేచ్ఛను అందుకోండి! వందేమాతరం!"

.... .... .... .... ....

## సారమేయమో? అప్రమేయమో?

చావడి అంతా సైలెన్సు. సైలెన్సులోనే ఆమె అడుగు లోపలకు పెట్టింది. తెలిసికొన్నదప్పుడే అక్కడ ఆ చావడిలో కూరుచున్నది తన భర్తే అని—రుసరుస ముఖం అతనూ ఆమె భర్తే! అతను!

"లైఫ్ చూడవద్దటండీ!"

"కాఫీ టైముకు ఏడవవద్దటండీ?"

పై సంభాషణవాక్యాలు రెండూ కూడా అండీలతోనే అంత్యం చూపించడంవల్ల ఎవరేదన్నది, ఎవరు ఎవరిని మన్నించింది, ఎవరు ఎవరిని పలుకరించింది తెలిసికోవడం స్పష్టంగా వివరిస్తేనే గాని తెలిసికోవడం కష్టమేమో కాగితం మీద, కంఠాన్ని బట్టి తెలిసికోగలిగినా—మొదటి వాక్యం భార్యది. రెండోవాక్యం భర్తదీని. మఱి భార్య, "ఇక్కడ బల్లమీదపెట్టి, తలుపు తీసివుంచే వెళ్ళాను. ఇంకా అంతకంటె వెల్లడిగా ఎవరు చూపించగలరు చేసి? ఈ బల్లమీద పెట్టి వెళ్ళాను. కప్పునిండా పోసి సాసరులో కప్పు వుంచి" అని బల్ల చూపింది. "అవేనా?" దూరాన్ని ఉన్న ఉత్తివాటిని చూపాడు భర్త. "ఆవే! కాఫీ కాజేసే అల్లా ఇదవుతారు? టౌన్‌లో కూడా ఇంత ఖాయిదా

అవితే కష్టంసుండీ ! కొంత అన్నది బతకడం ! కార్యం నా దేకాంతంగాని కడాపటి దాకా ఏకాంతమే ? ఎందాకా అని ఈ తలుపేసు క్కూర్చోవడం ? ఇంట్లో పడివుండడమూను ? అయినా ఇంతలోకే ఎవరువచ్చి త్రాగేసేవారు ఉంటారు ? మన సావిట్లోకి వచ్చి ? కుక్కైనా కావాలి ! పిల్లైనా కావాలి !" అని అదో సమర్శగా అంది ఆ యిల్లాలు. విమర్శగా భర్త అనేడు "ఆ రెండూ అవితే యంత చక్కగా అంత వొబ్బిడిగా త్రాగిపోతాయా ?" భార్య : "అయితే పరాయి మగాడే అంటారా వచ్చి తాగేసింది ? భర్త "మగాడే కానక్కరలేదు. ఆడదీ కావచ్చు." — "అవితే మీరు చూశారన్నమాటే ఎవరో ఆపె ?—" నివ్వెంత వొట్టుపెడితే అంత వొట్టు. నే నెవర్నీ చూడలేదు." — "అవి ! మీరే తాగేశారు ! తాగేశే యీ తగు వంతా "—

మగడు మాట్లాడడు, భార్య "అంతా ఐదు నిమిషాలు కాలేదండీ ఆలా వెళ్ళి. అదేదో మేళం తాళం వినిపిస్తే విడ్డూర మేమిటా అని వెళ్ళి చూచాను."

"వెళ్ళకపోతే మునిగిపోయిందా ?"

"ఇన్నాళ్ళూ వెళ్ళానా ? నిజంగా చెప్పండీ ! ఇక్కడ కాఫీ మీరు తాగలేదంటారా ? ఇంకా దాని ఆవిరి యంతరాళంలో యగపిస్తునే వుంది. పరిమళిస్తూనే ఉంది. ఇంతలోకే మాయం చేసే వాళ్లు ఎవళ్లు వచ్చిపోయేరు మన చావడిలోకి ? వా డెవడో ఇంట్లో తెప్పాలా తెడ్డూ ఏమన్నా సంగ్రహించుకుపోలేదుగదా ? చూశారా ఇల్లంతా సరిగా మీరు ? పోయేదాన్ని తలుపాపల గొళ్ళెం పెట్టి తాళం నొక్కుకుపోనన్నా పోయానుగాను. సరిగా

రెండు కావస్తూంది. మీరు పైముకు వచ్చి కాఫీ తాగక మానరు అని ఇలా వుంచి, అలా వెళ్ళాను. ఇంతలోకే ఇంత వింతా? ఫిల్టర్ కాఫీ కూడాను మనది."

భర్త బ్రేక్ "కాదని ఎవరన్నారు?"—ఆమె "అసలు నీలగిరి గుండుగింజల పొడుంతో చేసింది!" తిరిగి బ్రేక్: "నేను లేదన్నానా?" ఆమె "నేనూరికే ఓ చంచాడే చవి చూచాను పంచదార సరిపోయిందో లేదో అని తెలుసు కునేందుకు." మూడో బ్రేక్ "మిగతా దేమైందన్నానా?" ఆమె "ఏదో బుద్ధిగడ్డితిని ఈ రోజునే అవలకు వెళ్ళాను. మరెప్పుడూ వెళ్ళను. రండి! ఇల్లంతా సరిచూదాం! ఇంట్లో ఎవడన్నా దూరివున్నాడేమో దొంగ?"

అందుమీద భార్యాభర్తలమధ్య మరి కొంత సంవాదానికి అవకాశం చిక్కింది. "దొంగంటే ఎలా వుంటాడో నీకు తెలుసా?" "దొంగంటేనే ఎఱగనంటారా?" "ఎప్పుడు చూశావు?" రోజూ పోలీసులు రోడ్డంట నడిపించుకు వెళుతూ ఉండడం ఎవర్నంటారు దొంగల్ని గాక." "వాళ్లు దొంగలు కారు. దొంగతనం వాళ్ళమీద మోపి ఇతరులు వాళ్ళను దొంగ లుగా భావిస్తున్నారు. అసలు దొంగ కనేబడడు ఎవరికీని. ఎవరికీ దొఱకనే దొఱకడు." "పోనీలేండి దొరక్కపోతే పీడేపోయిరి. మీకాఫీ మాటేమిటి ప్రస్తుతం?" "కాఫీహోటల్లో త్రాగి అలా ఆఫీసుకు పోవడమే! మరి ఆలస్యమెందుకు లేవండి! ఈ మాటైనా తాళం వేసుకు వెడతా?" "ఎక్కడకూ?" "ఆ ప్రొసెషన్‌తో కూడా!" "మళ్ళీ రావడం?" "మీరు ఆఫీసునుంచి వచ్చేసరికి? "ఈవేళ ఒక గంటముందే వచ్చే

స్తున్నాను." "అలా అవితే ఈ తాళం మీవద్దనే వుంచుకుని, కుంప టంటించి, కూర తరుగుతూ వుండండి నేవచ్చేసరికి! 'త్యాగయ్య' సినీమాకు వెడదాం పెందలకడే!" "మరెక్కడకో వెళ్ళవు?" "అక్కడికే వెడతా! ఆమెకూడా భక్తురాలే" "ఆమె?" "ఆమేనండీ!" "ఆడదా?" "ఆడదే! నాలాంటిదే? అయితే నాకంటె లక్షరెట్లెక్కువపెట్టి పుట్టిందేమో! దేవు డామెకు ప్రత్యక్షమయ్యాడు! అంతా భక్తే! అంతా పరవశమే!" అట్లా అవితే ఆఫీసుకు వెళ్ళకుండా నేనూ వస్తాను నీతో!" "మీరు వచ్చేదాకా నేనుండను సుమండీ! భక్తి భక్తే! రక్తి రక్తే! ఇప్పుడు నేను పూర్తిగా భక్తి పరవశురాలనై యున్నాను. మీ రాపినా ఆగబోను." అన్నంతపనీ చేసింది ఆమె. నిమిషం ఆగలేదు ఆమె—భర్త తనను ఎక్కడ వెన్నంటిపోతాడో అని ఒకటే పరుగు. "ఈ తాగేసింది సారమేయమో? అప్రమేయమో? తేల్చకుండానే పోతావుటే కొంపలోంచి?" అంటూ వుత్తి కాఫీకప్పు చేతపుచ్చుకు భర్త నట్టింట చతికిలబడేలా ఆమె అంతలో అదృశ్యం అయింది.

.... .... .... .... ....

## భావుమఆది ఊాం

"ఓ కురూపుల్లారా! ఓ కబోదుల్లారా! రాజబాటను కొంచెం వోరగా నడచి పోలేరుటర్రా!" యని అనేటంత యసహ్యాపుటిదిలోకీ, అనుకోనంత యంటరానితనపు టాక్రమణలోకీ, వచ్చేశాడు భావనాచార్యులు.